

ట్రక్కు మీద బాతు



లియోనార్డ్ కెస్లర్



ట్రక్కు మీద బాతు

లియోనార్డ్ కెస్లర్

తెలుగుఅనువాదం


చిలకపాటి శశిధర్



జాక్‌కు పెంపుడు జంతువులు ఉండేవి......

ఒకటి కాదు రెండు కాదు

బోలేడు పెంపుడు జంతువులు.



ఒక కుక్క,




రెండు పిల్లులు,



మూడు కప్పలు,



నాలుగు బంగారు
చేపలు,



ఐదు తెల్ల ఎలుకలు,



మరి ఆరు కుందేలు
పిల్లలు కూడా !

“జాక్, నీకు పెంపుడు జంతువులు

ఎక్కువ అయియాయి”అంది జాక్ తల్లి.


"కానీ అమ్మా!" బదులు చెప్పాడు జాక్ .”
“ ఎవ్వరికైనా పెంపుడు జంతువులు
ఎక్కువ అవుతాయా”?

"అవును," అంది అతని తల్లి.

“నువ్వు చాలా ఎక్కువ పెంపుడు
జంతువులు పెంచుతున్నావు”!

బౌ-వౌ! మ్యావ్!

కీచు! నాకు వినపడేదంతా ఇవే.





వ్రోమ్ ! వ్రోమ్!


అది పెంపుడు జంతువు అరుపు కాదు.

వ్రోమ్ !

అది ఒక ట్రక్కు.

జాక్ తండ్రి ఒక పెట్రోల్ బంక్ యజమాని.


బయట ఒక ట్రక్కు ఆగి ఉంది.





వ్రోమ్!

ట్రక్కుకు పెట్రోల్ అవసరమైంది.



జాక్ బయటకు పరుగెత్తాడు.

అక్కడ ట్రక్కు ఉంది,

సరిగ్గా పెట్రోల్ పంపు దగ్గర.

అది ఒక ట్రక్కు.

బాతులు ,కోళ్లతో నిండి ఉంది.


పోమ్! పోమ్!

"నాన్నా, నేను సహాయం చేయనా?" అని జాక్ అడిగాడు.

“ఆ బండి కడుపు నింపు!" అని జాక్ తండ్రి అన్నాడు.

జాక్ పెట్రోల్ పంపు దగ్గరకు పరిగెత్తాడు.

అతను ట్యాంకును పెట్రోల్ తో నింపాడు.



"అంతా నిండిపోయింది!" అని జాక్ ట్రక్కు డ్రైవర్‌తో అన్నాడు.

దానికి ఐదు డాలర్లు అవుతుంది.


"ధన్యవాదాలు," అన్నాడు ట్రక్కు డ్రైవర్.

“ఇదిగో ఐదు డాలర్లు.

ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు.

ఇదిగో నీకు పది సెంట్లు టిప్పు!”

ఇక ట్రక్కు డ్రైవరు తన కోళ్ళు,బాతులు తో నిండిన ట్రక్ లో వెళ్ళిపోయాడు.







ఇంతలో కువ! కువ! జాక్ కు వినిపించింది.అది ట్రక్కు నుంచి కాదు!

జాక్ చుట్టూ చూశాడు.

అది ఏమిటి?

కువ! కువ! అని అరుస్తున్న ఒక చిన్న పసుపు రంగు బాతును చూశాడు.

దాన్ని చేతుల్లోకి తీసుకున్నాడు.





“ఐయ్యో ! “ “నువ్వు ట్రక్కులోంచి పడిపోయావా!" అన్నాడు అతను.

“భయపడకు, బుల్లి బాతు.”

“నువ్వు నా పెంపుడు జంతువుగా ఉండొచ్చు.”


అప్పుడు జాక్ ఇలా ఆలోలోచించాడు,

కానీ నాకు ఇప్పటికే చాలా ఎక్కువ పెంపుడు జంతువులు ఉన్నాయిగా.

అ బాతును తన చొక్కా లోపల దాచుకున్నాడు .

"అక్కడే ఉండు," అని బాతుతో చెప్పాడు.

“నాకు ,నిన్ను పెంచుకోవచ్చో లేదో తెలిసే దాకా”.....



జాక్ ఇంట్లోకి పరిగెత్తాడు.

కువ!కువ!

చిన్న బాతుకి ఎంత పెద్ద అరుపో!

"ష్ష్!" అన్నాడు జాక్.

“అది ఏమిటి?” అని అతని తండ్రి అడిగాడు.

"ఏది ఏమిటి?" అని జాక్ అడిగాడు.

ఆ కువ! కువ!

ఏ కువ! కువ! ?

ఆ కువ ! కువ!


"ఏమి కువ,కువ ?" అని జాక్ తిరిగి అడిగాడు.

“నీకు ’ కువ ‘ శబ్దం వినిపించట్లేదా”?

జాక్ తండ్రి అడిగాడు.

"ఏమి కువ ?" అని అమ్మ అంది.

“ఆ కువ!" అన్నారు నాన్న. కువ! కువ!







జాక్, నీకు కువ శబ్దం వినిపిస్తోందా?

అతని తల్లి అడిగింది.

"ఏం కువ?" అని జాక్ అడిగాడు.

కువ! కువ! కువ!

అది బుల్లి బాతు అరుపు.

తన చిన్న పసుపు తల బయటకు పెట్టింది . కువ!





"జాక్," అని అతని తల్లి అంది.

“నీకు చాలా ఎక్కువ పెంపుడు జంతువులు ఐయ్యిపోయాయి.

ఆ బాతును వెనక్కి పంపించు!”

"అది చిన్న తమాషా మాత్రమే, అమ్మా," అన్నాడు జాక్.

"ఇకపై జోకులు వద్దు," అని అతని తల్లి అంది.

మరి, ఇకపై పెంపుడు జంతువులు వద్దు! పంపించే!

ఆ పెద్ద అరుపులు అరిచే బుల్లి బాతుని!



జాక్ బాతును ,ట్రక్కు వద్దకు తిరిగి తీసుకువేల్లలేడు.

అంచేత అతను బాతును పట్టణంలోకి తీసుకువెళ్ళాడు.

అతను ముందు మిఠాయి దుకాణానికి వెళ్ళాడు.





మీకు ఒక చిన్న పసుపు రంగు బాతు కావాలా?

అతను దుకాణంలోని వ్యక్తిని అడిగాడు.

"అవును, కావాలి " ధన్యవాదాలు, చెప్పాడు ఆ వ్యక్తి.



అబ్బా, ఎంత బొద్దుగా ఉన్న చిన్న బాతు ఇది?

ఇది మంచి బాతు విందు అవుతుంది!

"బాతు భోజనామా !" అన్నాడు జాక్.

అయ్యో! నా బాతుని నాకు తిరిగి

ఇచ్చేయ్యండి.



జాక్ వీధిలో కి ఇంకా ముందికి నడిచాడు.






అప్పుడు అతను ఒక చిన్న పిల్లని కలిశాడు.

నీకు ఒక పసుపు రంగు బాతు కావాలా?

"పెంపుడు జంతువుగా?" అని జాక్ అడిగాడు.

"ఓ, అవును!" అంది ఆ చిన్నపిల్ల”







ఆమె పైకి కిందకి ఆనదము తో గంతులు వేసింది.

“ఓహ్, అవును, నాకు కావాలి!”

“మరి దానికి ప్రతిరోజు ఆహారం పెడతావా?”

జాక్ అడిగాడు,

"అవును," అంది ఆ అమ్మాయి. "అవును, నేను పెడతాను !"



జాక్ ఆ బాతును చిన్న అమ్మాయికి ఇచ్చాడు.

“ఇక సెలవు , బుల్లి బాతు," అన్నాడు జాక్.

నువ్వు నా పెంపుడు జంతువువైతే బాగుండేది.!

జాక్ తిరిగి రోడ్డు పైకి వెళ్ళాడు

అతని ఇంటికి చేరుకున్నాడు. అతను అంత సంతోషంగా లేడు.

ఆ బాతు నాకు పెంపుడు జంతువుగా ఉంటే బాగుండేది.

అతను అనుకున్నాడు.



అతని తల్లి ఇలా అంది, '"సరే, జాక్,

నువ్వు ఆ బాతును ఇచ్చేశావా?

"అవును అమ్మా, ఇచ్చేసాను,"
అన్నాడు జాక్.

కువ! కువ! కువ!

అయితే ఆ అరుపుఎవరిది?

"ఏం అరుపు?" అని జాక్ అన్నాడు.

“ఆ కువ! కువ!!" అని అతని తల్లి
అంది.






"కానీ నేను దాన్ని ఇచ్చేశానే," అన్నాడు జాక్.

“నేను దాన్ని ఒక చిన్న పిల్లకి ఇచ్చాను.”

“ఇంతలోకి అతను ఆ బుల్లి బాతును చూసాడు”! అన్నాడు అతను.

“నన్ను వెంటాడుతుంది ఆ బాతు!”





"ఇకపై పెంపుడు జంతువులు వద్దు!" అని అతని తల్లి అరిచింది.

ఇంతలోకి జాక్ తండ్రి పిలిచాడు.

“జాక్, నువ్వు నాతో వస్తావా?”

ఒక కారు ఇరుక్కుపోయింది.

నేను వెళ్లి సహాయం చేయాలి.


"ఓ, సరే!" అన్నాడు జాక్. "నేను వస్తాను!"

అతను ట్రక్కులోకి దూకాడు


తన తండ్రి పక్కన కూర్చున్నాడు.

ఆ కారుకు వెంటనే సహాయం కావాలి!

జాక్ తండ్రి అన్నాడు.








వారు కొండ పైకి వేగంగా వెళ్లారు!

వారు కొండ వేగంగా దిగారు!



జాక్ తండ్రి కొండ దిగుతుండగా కొంతమంది దారిలో చూశాడు.

అతను హారన్ కొట్టాలనుకున్నాడు.

కానీ హారన్ పని చేయలేదు!

జాక్ తండ్రికి తెలియట్లేదు


సమయానికి ఆపగల్గుతాడో లేదో.

అతను ఆ హారన్ ఎంతగా మోగించాలనుకున్నాడో!

కానీ హార్న్ అస్సలు పని చేయలేదు!

వారు కొండ దిగి వెళ్లారు.





కువ! కువ! కువ! బుల్లి బాతు ట్రక్కు మీద ఉంది.

కువ! కువ! కువ! బుల్లి బాతు అరిచింది.

"చూడు!" అన్నాడు జాక్.

జనాలుబాతు అరుపు వింటున్నారు!

జనాలు బాతు అరుపు విన్నారు.

వారు దారి నుండి తప్పుకున్నారు.




“నువ్వు ఇక్కడ ఉండటం మంచిదైంది!”

జాక్ అన్నాడు.

“ఇది మంచి విషయం

నువ్వు ఒక బుల్లి బాతువి

పెద్ద కువ శబ్దంతో!”



చివరికి జాక్ తండ్రి

ట్రక్కును ఆపగలిగారు.

అతను ఎంత ఆనంద పడ్డాడో!

జాక్ కూడా ఎంత సంతోషంగా ఉన్నాడో.

జాక్ ఆ చిన్న బాతును ఎత్తుకున్నాడు.

జనాలు బాతును చూడటానికి పరుగెత్తారు.

“బాతు అదృష్టవశాత్తు

ట్రక్కులో వుంది," అని జాక్ తండ్రి చెప్పాడు.

"బాతుకు జై!" అని అక్కడి జనాలుఅన్నారు.

ట్రక్కు మీద ఉన్న బాతుకు జై!





బాతు చుట్టూ చూసింది.

“కువ! కువ! అని బాతు అరిచింది.


“నాకు ఆ బాతు అరుపుఅంటే ఎంత ఇష్టమో?”

జాక్ తండ్రి అన్నాడు.

"ఏం కువ! అని జాక్ నవ్వాడు.

“ఆ కువ! కువ! అన్నాడు అతని తండ్రి.

నీ కొత్త పెంపుడు బాతు అరుపు!


AIR